


# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY NEWS PAPER

ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం, జులై 19, 2024 పేజీలు : 4 వెల : రూ.3




## 'రుణ' విముక్తానందం..




## లక్ష్యసాధనకు పట్టుదలతో కృషి చేయాలి





## బాబాకు ఘనంగా పూజలు..

# ఎర్రగడ్డ అక్రమాలపై పొంగులేటి దృష్టికి తీసుకెళ్తాం



**తిరుమలాయపాలెం, జులై18 (తెలంగాణ కెరటం) :** గ్రామ పంచాయితీలో జరిగిన అవినీతి అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికి తీస్తుంటే తన తప్పులు ఎక్కడ బయట పడుతాయోనని దొంగే దొంగ దొంగ అని అరిచిన చందంగా మాజీ సర్పంచ్ వ్యవహారం ఉందని బిఆర్ఎస్ నాయకులు ఆ రోపించారు. తిరుమ లాయ పాలెం మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలో స్థానికులతో కలిసి బిఆర్ఎస్ నాయకుడు గడ్డం వీరభద్రం అధ్యక్షతన గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పోలెపొంగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో జరిగిన అవినీతి అక్రమాలను సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి తీసుకుని వచ్చి ఆధారాలతో సహా పంచాయితీ కార్యదర్శి సుస్మిత పై జిల్లా కలెక్టర్ కు,జిల్లా పంచాయితీ అధికారికి,ఎంపిడిఓ,ఎంపీ ఓలకు పలుమార్లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశామన్నారు.గ్రామాభివృద్ధి విషయంలో గ్రామస్తులంతా ఐక్యమత్యంతో కార్యదర్శి అక్రమాల పై పోరాడుతుంటే తనకు సంబంధం లేని విషయంలో మాజీ సర్పంచ్ తలదూర్చడం సబబుకాదన్నారు.ఈ అత్యుత్సాహం చూస్తుంటే తన అవినీతి అక్రమాలు బట్టబయలవుతాయని గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లుగా ఉన్నదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ కాదు కందాళ ఎజెంట్ వి..!కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకుంటున్న సదరు మాజీ సర్పంచ్ పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి ఎజెంట్ గా పని చేశాడని,ప్యాకేజీ తీసుకుని ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రచారం కూడా చేశాడని,కాంగ్రెస్ పార్టీకి ఓటు కూడా వేయలేదని దుయ్యబట్టారు.పంచాయితీలో చేసిన అవినీతి బయటపడకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీకి,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి అంటిస్తూ విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నాడని కాంగెస్ నాయకులు అతని ట్రాప్ లో పడొద్దని విజ్ఞప్తి చేశారు.ఎర్రగడ్డ గ్రామంలో సోదర భావంతో ఉంటున్న ఆయా పార్టీల నాయకుల మధ్య చిచ్చు పెట్టే యత్నం చేస్తున్నాడని తెలిపారు.కార్యదర్శి అవినీతి ఆగడాలు..!గ్రామంలో కార్యదర్శి చేసిన అక్రమాలకు బాధితుల ద్వారా వెల్లడించారు.విద్యుత్ మీటర్,కళ్యాణ లక్ష్మి,జనన,మరణ ధృవీకరణ పత్రాలు మంజూరుకు లబ్దిదారుల నుండి కార్యదర్శి వేల రూపాయలను బలవంతంగా వసూలు చేసినట్లు బాధితులు ఆరోపించారు.అడిగినంత ముట్ట జెప్పే వరకు ధృవ పత్రాలను ఇవ్వలేదని వాపోయారు.గ్రామసభలకు హాజరు కాని కోరం ప్రజల సంతకాలను మల్టీ పర్పస్ వర్కర్ల తో ఫోర్జరీ చేయించి ఇష్టారాజ్యంగా తీర్మానాలు చేసిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.ఉపాధి హామీలో పని చేయకుండానే మల్టీ పర్పస్ వర్కర్లు,వారి కుటుంబ సభ్యులకు మస్టర్ వేయించి వారి వద్ద నుంచి వేల రూపాయలను బలవంతంగా వసూలు చేశారని,అదే మల్టి పర్పస్ వర్కర్ తో మాజీ సర్పంచ్ ఇంట్లో మరుగుదోడ్లు కడిగించారని కన్నీటి పర్యంతమయ్యారు.కాగా పంచాయితీలో జరిగిన అవినీతి పై పంచాయితీ రాజ్ కమీషనర్ కి, రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఫిర్యాదు చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో,టేకుమట్ల బాబు రావు, మేడ వెంకన్న, కుక్క వెంకన్న, సోమనపల్లి వీరభద్రం, సోమనపల్లి నరేష్, ఘంటా క్రాంతి, పోలేపొంగు ప్రసాద్, మండల్లోజ్ ప్రభాకర్, గోవిందా అన్వేష్, బొడ్డు పల్లి కుమారి, ఉప్పే నిరోషా, గుంటి అమరావతి,చీమ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కాదు..**
**కందాళ ఏజెంట్ వి..!**

**దొంగే దొంగ అన్నట్లుగా**
**మాజీ సర్పంచ్ వ్యవహారం**

**పార్టీల మధ్య**
**చిచ్చు పెడితే సహించం**

**బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు**
**పోలెపొంగు వెంకటేశ్వర్లు**

## హస్తకళ ప్రదర్శన ప్రారంభం..

**ఖమ్మంబ్యూరో, జులై18 (తెలంగాణకెరటం) :** ఖమ్మం నగరంలో మయూరి సెంటర్ శ్రీ సాయి చేనేత హస్తకళ ప్రదర్శన ను మున్సిపాలిటీ కార్పొరేషన్ నగర మేయర్ పునుకొల్లు నీరజ నిర్వాహకులు కంభంపాటి పద్మజా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్థపు మురళి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ నీరజ మాట్లాడుతూ ప్రజలందరికీ కావాల్సిన వస్తువులు అన్ని ఒకే చోట దొరకడం గమ్హార్ధమని దీనిని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. స్థానిక పెవిలియన్ గ్రౌండ్ మైదానంలో ఆషాడ శ్రావణ మాసం సందర్భంగా నిర్వహిస్తున్న మేగా సేల్ శ్రీ సాయి చేనేత హస్తకళ ప్రదర్శనను సందర్శించి అవసరమైన వస్తువులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . డ్వాక్రా మరియు చేనేత ఉత్పత్తులు అలాగే అఖిల భారత హస్తకళావస్తువులు , నగిషి వస్త్రముల ప్రదర్శన అమ్మకాలుఆగస్టు 9వరకు ప్రతిరోజు ఉదయం గం॥ 10-00 ల నుండి రాత్రి గం॥ 9-00 ల వరకు కొనసాగుతుందని . మా దగ్గర దగ్గర పోచంపల్లి, మంగళగిరి, చీరాల శారీస్ & డ్రస్ మెటిరియల్స్, కలంకారి శారీస్ & డ్రస్ మెటీరియల్స్, ఉప్పాడ, నారాయణపేట, గద్వాల్, మాధవరం, ధర్మవరం, పట్టుశారీస్, కాశ్మీరీ శారీస్, కాశ్మీరీ డ్రెస్ మెటీరియల్స్, బెంగాలి కాటన్, ప్యాన్సి డ్రస్ మెటీరియల్స్ బాగల్పూర్ శారీస్ & డ్రెస్ మెటీరియల్స్, కలకత్తా జామ్ ధానీ వర్క్ శారీస్, కాంత వర్క్ థారీస్ & డ్రస్ మెటీరియల్స్, మొదలైన వస్తువులు లభిస్తాయని నిర్వాహ కురాలు కంభంపాటి పద్మజా పేర్కొన్నారు.



## బాబాకు పూలతో ఘనంగా పూజలు...





**ఖమ్మంబ్యూరో, జులై18 (తెలంగాణకెరటం) :** వివిధ రకాల పుష్పాలతో దీక్షపరులు, భక్తులచే ఊరేగింపు ఖమ్మం గాంధీచౌక్ శ్రీ వర ప్రధాత షిర్డీసాయి మందిరంలో ఆషాడ శుద్ధ పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా గురువారం ఉదయం వివిధ రకాల పుష్పాలతో దీక్షపరులు, భక్తులచే ఆలయం ప్రాంగణం నుండి ఊరేగింపుగా బయలుదేరి గాంధీచౌక్, పీఎస్ఆర్ రోడ్డు, పొట్టి శ్రీరాములు రోడ్ మీదుగా మళ్లీ ఆలయానికి చేరుకుని సాయినాథ్ స్వామి వారికి పుష్పాలతో "అర్చన, అభిషేకం చేశారు. అనంతరం పల్లకి సేవ" తదుపరి మహిళలచే ప్రత్యేక హారతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్ , కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్రావు, గరికపాటి వెంకట్రావు, చెరుకూరి కృష్ణమూర్తి, డాక్టర్ ఇంద్ర, వేగ్గలం శ్రీను, పొట్టి ప్రసాద్, కాకరపర్తి సూరి, భజన నాగేశ్వరరావు అనేకమంది సాయినాధుని భక్తులు, సభ్యులు పాల్గొన్నారు.



# 'రుణ' విముక్తానందం..





**ఖమ్మంబ్యూరో, జూలై 18 (తెలంగాణ కెరటం) :** రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర సచివాలయం నుంచి శాసన మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి, ఇతర మంత్రి వర్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రఘునాధపాలెం మండలం వి. వెంకటాయపాలెం రైతు వేదిక నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా రాష్ట్రంలోని పలు రైతుల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీడ్ బ్యాక్ స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తాము అధికారంలోకి వచ్చిన 8 నెలల లోపు 2 లక్షల రూపాయలను ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తున్నామని, రెండవ విడతలో లక్షన్నర వరకు, మూడవ విడతలో రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ భూమి ఉండి రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ పథకం వర్తింపజేస్తామని, రేషన్ కార్డు రుణమాఫీ పథకానికి ప్రామాణికం కాదని, 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్స్ ను అసలు వడ్డీ కలిపి ప్రతి రైతు కుటుంబానికి 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింప చేస్తామని సీఎం తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో వి. వెంకటాయపాలెం రైతు సీతారాం తో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఎన్ని ఎకరాల భూమి ఉన్నది, ఎంత రుణం తీసుకున్నది, పిల్లలు, ఎం చదువుతున్నది, రుణమాఫీ ఎలా అనిపిస్తుంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం నష్టం వచ్చినట్లు, రుణమాఫీ తో తిరిగి వ్యవసాయం చేయడానికి అవకాశం కల్గినట్లు తెలిపారు. తనలాంటి యువరైతులు వ్యవసాయం వైపు మల్లేలా రుణమాఫీ సహకరిస్తున్నదని తెలిపారు. రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో రఘునాధపాలెం మండలం వి. వెంకటాయపాలెం రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డిసిసిబి చైర్మన్ వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, ఉద్యానవన శాఖ అధికారి వెంకట రమణ, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధనకు పట్టుదలతో కృషి చేయాలి



**ఖమ్మంబ్యూరో, జూలై 18 (తెలంగాణ కెరటం) :** లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్ జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకులతో సమస్యలు, సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్ ను అనుసరించాలని ఆయన అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని, తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని ఆయన అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేరుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనికావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లా లని అన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయా లుగా మలచుకోవాలని అన్నారు. చదువు తో పాటు అరగంట ఆటలు, వ్యాయా మానికి ఖచ్చితంగా కేటాయించాలన్నారు. మానసికంగా దృఢంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. టాయిలెట్లు, త్రాగునీటి సమస్యతో పాటు సౌకర్యాల గురించి దృష్టికి తేవాలన్నారు. పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## సమగ్రాభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేయాలి



**ఖమ్మంబ్యూరో, జూలై 18 (తెలంగాణకెరటం) :** జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళిక చేయాలని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కలెక్టర్ తో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా ముందుకు నడవాలన్నారు. ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కేంద్రం నుండి రావాల్సిన నిధుల విషయమై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి, అశ్వారావుపేట శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, జారే ఆదినారాయణ, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, తదితరులు ఉన్నారు.

## మీ 'రుణం' తీర్చుకుంటున్నాం..



**కూసుమంచి, జూలై18 (తెలంగాణకెరటం) :** కాంగ్రెస్ అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వమని... వారి బాగు కోరుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా రుణమాఫీ అమలు చేసి.. వారి రుణం తీర్చుకుంటున్నామని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష పంట రుణాలను మాఫీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం నాయకన్ గూడెం, కూసుమంచిలో నిర్వహించిన రైతు సంబరాల్లో ఎంపీ పాల్గొన్నారు. నాయకన్ గూడెం టోల్ ప్లాజా నుంచి కూసుమంచిలోని రైతు వేదిక వరకు రైతులు ట్రాక్టర్ల ర్యాలీని నిర్వహించగా ఎంపీ రఘురాం రెడ్డి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి స్వయంగా ట్రాక్టర్లు నడిపి కర్షకుల్లో ఉత్తేజం నింపారు.సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీని వాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు రైతులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లా డుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే గ్యారంటీలను అనులు చేసిందన్నారు. ఏక కాలంలో రూ.2లక్షల వరకు రుణా లను మాఫీ చేస్తూ.. మాట నిలబెట్టుకుందన్నారు.

తెలంగాణ కెరటం TELANGANA KERATAM
తెలుగు దిన పత్రిక
TELUGU DAILY NEWS PAPER
శుక్రవారం, జూలై 19, 2024

## రైతు రుణమాఫీ నిధుల విడుదల



**ఇల్లెందు, జులై18 (తెలంగాణ కెరటం):** రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజక వర్గం సుదిమళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు వేదిక నుండి స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రుణమాఫీ

### అధికారులతో సమీక్ష కలెక్టర్ సమీక్ష



**భద్రాద్రి జిల్లా ప్రతినిధి, జులై18 (తెలంగాణ కెరటం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు రుణమాఫీ పథకం జిల్లాలో అమలుపై అన్ని బ్యాంకుల అధికారులతో గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా లోని ఐదు నియోజకవర్గాల్లో లక్ష రూపాయలు లోపు రుణాల మాఫీ క్రింద 28018 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. ఈరోజు గుర్తించిన లబ్ధిదారులందరికీ తమ బ్యాంక్ అకౌంట్లో రుణమాఫీ డబ్బులు జమవు తాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అన్ని బ్యాంకుల అధికారులు రుణమాఫీ డబ్బులను రైతులకు అందించాలని మరే ఇతర రుణములకు ఈ డబ్బులను నిలుపదల చేయరాదని బ్యాంక్ అధికా రులను ఆదేశించారు. అదేవిధంగా రైతులు రుణమాఫీ పథకం డబ్బులను ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రుణమాఫీ పథకం కింద భూమి కలిగి ఉన్న రైతు ప్రతి కుటుంబానికి రెండు లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. 12-12-2018 వ తేదీన లేదా ఆ తర్వాత మంజూరు అయినా లేక రెన్యువల్ అయినా రుణాలకు, 09-12-2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.

# చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి

### లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు భద్రు నాయక్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూలై 18 (తెలంగాణ కెరటం):** రాష్ట్రంలో దళితులు, గిరిజనులపై నిరంతరం జరుగుతున్న దాడులను ఆరిక ట్టెందుకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు భద్రు నాయక్ అన్నారు. గురువారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి రోజు ఏదో ఒక చోట గిరిజనులు, దళితులపై దాడులు కొనసాగుతునే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులను అరికట్టి నిందితులపై చర్యలు తీసుకోవడంలో రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. చట్టం ప్రకారం ముఖ్యమంత్రి అధ్యక్షత ఏర్పాటు చేయాల్సిన హైపవర్ కమిటీని ఏర్పాటుచేసి ప్రతి ఆరు నెలలకొ కసారి సమీక్ష చేసి దళితులు, గిరిజనులపై దాడులను ఆరికట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రస్థాయి ఎస్సీ, ఎస్టీ విజలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాల ని, కమిటీలో ఎస్సీ సంఘాల నాయకులకు అవకాశం కల్పించాలన్నారు. అన్ని జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలు ఎర్పాటుచేయాలి. ప్రతి మూడు నెలకొకసారి కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించాల్సిన సమీక్ష సమావేశాలు నిర్వహించడం లేదన్నారు. సిఅర్పి పేరుతో నిందితులకు స్టేషను బెయిల్ ఇవ్వడాన్ని నిలిపివేసి ఎస్సీ ఎస్టీ లప్రత్యేక రక్షణ చట్టం స్ఫూర్తిని కొనసాగిం చాలన్నారు. దాడులకు గురైన బాధితులకు తక్షణ సహాయం, నష్టపరిహారం, పునరావాసం కల్పించడంలో జాప్యం జరు గుతుందన్నారు. ప్రతి జిల్లా కు ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు. 2024 మే 28న కులం పేరుతో దూషించిన ఘటనపై అదే రోజు రాత్రి తొమ్మిది గంటలకు రఘునాథ పాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకో కపోవడం విచారకరమన్నారు. నిందితుడు సూర నరసింహ రావు రాజకీయ పలుకుబడి ఉపయోగిస్తున్న కారణంగా అట్రాసిటీ కేసు పట్ల పోలీస్ అధికారులు ఉదాసినత వహిస్తున్నట్లు ఉందని ఆరోపించారు. అగ్రకుల అహంకారం అనే భావనతో కులం పేరుతో దూషించడంపై వివరించాలని అన్నారు. నేటికీ ఫిర్యాదు చేసి నెలన్నర గడుస్తున్న పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టకపోవడం విచారకరం అన్నారు. అజ్మీరా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. రఘునాథ పాలెం మండలంలోని కె.వి బంజర గ్రామంలో తాను గత నాలుగు సంవత్సరాల నుండి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా పని చేస్తున్నాన ని తెలిపారు. ఈ సంవత్సరం మే 28వ తారీకునా కరెంట్ ఏఈ పి.సతీష్, లైన్ మెన్ జి.సురేష్ సూచనలతో తాను కొందరికి ఇళ్లకు వెళ్లి, కరెంట్ బిల్లులు చెల్లించాల్సిందిగా కోరినట్టు పేర్కొన్నారు. ఈ విషయంలో సూర నరసింహారావు అనే వ్యక్తి తన దగ్గరకు వచ్చి, తన తల్లి ఇంటి దగ్గర ఉండగా కరెంటు బిల్లు కట్టమని ఎందుకు చెప్పావు ? నువ్వు ఎవరు చెప్పడానికి అంటూ తనను కులం పేరుతో దూషించడమే కాకుండా నన్ను ఎందుకు తిడుతు న్నావు అని ప్రశ్నించినందుకు భౌతిక దాడికి పాల్పడ్డాడు అని ఆరోపించారు .తనను ఎవరు ఏమి చేయలేరని, తనకు రాజకీయ నాయకులు తెలుసునని ... దూషించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయంపై అదే రోజు రాత్రి తొమ్మిది గంటలకు రఘునాథ పాలెం పోలీస్ లకు ఫిర్యాదు చేశానని, అయినా నిందితుడిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జూన్ 18 న సిపి కు, జులై 9వ తేదీన జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశానని తెలిపారు. వీరితోపాటు జాతీయ ఎస్టీ సంఘం కమిషన్, రాష్ట్ర స్థాయిలో ఎస్సీ ఎస్టీ కమిషన్ లకు కూడా ఫిర్యాదు చేశానన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని తన కు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు వీరన్న నాయక్, దేవళ్ల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

**భద్రాచలం, జులై18 (తెలంగాణ కెరటం):** ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగు లు, వంకలు,చెరువులు పొంగి ఉదృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండా లని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు.జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువు లు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదా లు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపడ తామని తెలిపారు. ఇప్పటికే డిడిఆర్ఎఫ్ బృందాన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించలన్నారు.

